ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం

వ్యవసాయ వాతావరణ పరిశోధన కేంద్రం

వ్యవసాయ పరిశోధన సంస్థ, రాజేంద్రనగర్, హైదరాబాద్.

బులెటిన్ నెం. XXXV/62/2024

రాష్ట్ర రైతాంగానికి

వాతావరణ ఆధారిత వ్యవసాయ సలహాలు

తేది: 03.08.2024 (శనివారం) నుండి 07.08.2024 (బుధవారం) వరకు

గ్రామీణ కృషి మౌసమ్ సేవ పథకం (GKMS Project)

భారత వాతావరణ శాఖ, న్యూఢిల్లీ.

**గత మూడు రోజుల వాతావరణం:**

గడిచిన మూడు రోజులలో రాష్ట్రంలో అక్కడక్కడ భారీ వర్షాలు మరియు చాలా చోట్ల తేలికపాటి నుండి ఓ మోస్తరు వర్షాలు కురిసాయి. పగటి ఉష్ణోగ్రతలు 28 నుండి 35 డిగ్రీల సెల్సియస్ మరియు రాత్రి ఉష్ణోగ్రతలు 20 నుండి 26 డిగ్రీల సెల్సియస్ గా నమోదయ్యాయి.

**రాబోవు ఐదు రోజుల వాతావరణ విశ్లేషణ (ఈరోజు మధ్యాహ్నం 1300 గంటల ఆధారంగా):**

హైదరాబాద్ వాతావరణ కేంద్రం వారు అందించిన సమాచారం ప్రకారం రాబోవు రాబోవు 24గంటలలో (02.08.2024 మధ్యాహ్నం 0100 గంటల నుండి 03.08.2024 ఉదయం 0830 గంటల వరకు) రాష్టంలో చాలా చోట్ల తేలికపాటి నుండి ఓ మోస్తరు వర్షాలు కురిసే సూచనలున్నాయి. తరువాత నాలుగు రోజులలో (03.08.2024 ఉదయం 0100 గంటల నుండి 07.08.2024 ఉదయం 0830 గంటల వరకు) రాష్ట్రంలో కొన్ని చోట్ల తేలికపాటి నుండి ఓ మోస్తరు వర్షాలు కురిసే సూచనలున్నాయి. పగటి ఉష్ణోగ్రతలు 27 నుండి 35 డిగ్రీల సెల్సియస్ మధ్య మరియు రాత్రి ఉష్ణోగ్రతలు 20 నుండి 25 డిగ్రీల సెల్సియస్ మధ్య నమోదుకావచ్చు.

**వాతావరణ ఆధారిత వ్యవసాయ సలహాలు**

- **వర్షాధార ప్రత్తి, మొక్కజొన్న, కంది మరియు వేరుశనగ పంటలలో ఆఖరి అంతర కృషి తరువాత గొడ్డు చాలును వేసుకోవడం వలన తరువాత కురిసే వర్షాల ద్వారా లభించే తేమను సంరక్షించుకోబడి పంటకు ఎక్కువ కాలం తేమ లభ్యమవుతుంది.**

**వరి**

- ఇప్పటివరకు నార్లు పోయని రైతాంగం, వర్షాలను సద్వినియోగము చేసుకొని పొలాలను దమ్ము చేసి వరి పంటను నేరుగా విత్తే పద్దతిలో విత్తుకోవడము వలన సమయము మరియు పెట్టుబడి ఆదా చేసుకోవచ్చు.
- నీరు ఆలస్యంగా వచ్చి దీర్ఘకాలిక వరి రకాల నారు నాటు పెట్టుకోవడం ఆలస్యమైన ప్రాంతాలలో, 50రోజుల వయస్సు ఉన్న నారు ఆకు చివరలను త్రుంచి వేసి కుదురుకు 4 నుండి 6 మొక్కల చొప్పున నాటువేయాలి.
- చరపు మీటరుకు 66 మొక్కలు ఒచ్చేలాగా 15X10 సెం.మీ దూరంలో నాటుకోవాలి.
- సిఫారసు చేసిన నత్రజని మోతాదులో సగభాగం నాటుపెట్టుకునే సమయంలో వేసుకొని మిగిలిన సగాభాగాని 20రోజుల వ్యవధిలో రెండు సార్లు పైపాతుగా అందించాలి.
- దీర్ఘకాలిక వరి రకాలలో మొదటి దఫా పైపాటు ఎరువులను పంట బాగా దుబ్బు చేసే దశలో నీటిని తీసివేసి అందించాలి. మరలా 48గంటల తరువాత నీటిని పెట్టాలి.

- నీరు సంవృద్ధిగా ఉన్న ప్రాంతాల్లో రైతులు స్వల్పకాలిక (120-125 రోజుల) వరి రకాల నారుమళ్ళు పోసుకోవడానికి ఇది అనువైన సమయం.
- 25 మరియు 21 రోజుల వయస్సు ఉన్న మధ్యకాలిక మరియు స్వల్పకాలిక వరి రకాలను నాటు పెట్టుకోవాలి.
- వరి నాట్లు వేసుకునే వారం రోజుల ముందు ఎకరాకు సరిపోయే నారుమడికి 800 గ్రా. కార్బోఫ్యూరాన్ 3సిజి గుళికలను ఇసుకలో కలిపి చల్లి నట్లయితే ప్రధాన పొలంలో పంటను 15-20 రోజుల వరకు కొన్ని రకాల పురుగుల నుండి కాపాడుకోవచ్చును.
- నాటు పెట్టిన తర్వాత ప్రతి 2మీటర్లకు కాలిబాటను తీయటం వలన గాలి వెలుతురూ బాగా ప్రసరించడంతో బాటు సుడిదోమ ఉదృతిని నివారించవచ్చు. అదేవిధంగా రైతులు ఎరువులు మరియు పురుగు మందులు పంటకు అందించడానికి సులువుగా ఉంటుంది.
- **ముందస్తు చర్య నివారణ భాగంగా ఎకరానికి 10 కిలోల కార్బోఫ్యూరాన్ 3 సిజి గుళికలను నాటిన 10 నుండి 15 రోజుల మధ్య వేసుకోవడం ద్వారా కాండం తొలుచు పురుగు మరియు ఉల్లి కోడును నివారించుకోవచ్చును..**
- వరి సాగు చేసే రైతులు వరిగట్లను శుభ్రంగా ఉంచుకోవాలి లేనట్లయితే గట్లమీద ఉండే కలుపు మొక్కలపైన కాండం తొలుచు పురుగు మరియు అగ్గి తెగులు నివసించి వరి పంటను ఆశించును.

**ప్రత్తి**

- ప్రస్తుతం కురిసిన వర్షాలను ఉపయోగించుకొని వర్షాధార ప్రత్తి పంటలో మొదటి దఫా మరియు రెండవ దఫా పైపాటు నత్రజని మరియు పొటాషియం ఇచ్చే ఎరువులను 20 మరియు 40 రోజుల అందించాలి.
- ప్రస్తుతం కురిసిన అధిక వర్షాల వలన ప్రత్తిలో వడలు తెగులు ఆశించుటకు అనుకూలం. పంట త్వరగా కోలుకోవడానికి నీటిలో కరిగే ఎరువులైన మల్టీ కె (13:0:45) లేదా 10 గ్రా. యూరియా లీటరు నీటికి కలిపి వారం రోజుల వ్యవధిలో రెండుసార్లు పోషకాలను పంటపై పిచికారి చేయాలి.
- ప్రస్తుతం కురిసిన అధిక వర్షాల వలన ప్రత్తిలో వేరుకుళ్ళు తెగులు ఆశించుటకు అనుకూలం. నివారణకు తెగులు సోకిన మొక్కల మొదళ్ళు చుట్టూ నేల తడిచేలాగా 3 గ్రా. కాపర్-ఆక్సి-క్లోరైడ్ మందును లీటరు నీటికి కలిపి వారం వ్యవధిలో రెండు సార్లు పోయాలి.
- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు పంటలో పిందె రాలుట గమనించడమైనది. నివారణకు 1శాతం పాలిఫీడ్ లేదా మల్టికె లేదా యూరియాతో పాటు 5మి.లీ వేపనూనె 1500పి.పి.యం మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు పంటలో పొగాకు లద్దె పురుగు ఆశించుటకు అనుకూలం. నివారణకు
    - గుడ్లు మరియు పిల్ల పురుగులను జల్లెడఆకులతో సహా సేకరించి నాశనం చేయాలి

    - ముందు జాగ్రత్తగా 5శాతం వేపగింజల కషాయాన్ని పిచికారి చేయాలి

**మొక్కజొన్న**

- **రెండవ దఫా 1/3 వంతు పైపాటు నత్రజని మోకాలి ఎత్తు దశలో తేమ ఉన్నప్పుడు అందించాలి.**
- **ప్రస్తుత వాతావరణ పరిస్థితులలో మొక్కజోన్నలో కాండం కుళ్ళు తెగులు ఆశించుటకు అనుకూలం. నివారణకు 1 గ్రా. కార్బండజిమ్ లేదా 3 గ్రా. కాపర్ ఆక్సి క్లోరైడ్ మందును లీటరు నీటికి కలిపి మొక్కల మొదళ్ళు తడిచేటట్లు పిచికారి చేయాలి.**

**కంది**

- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు పంటలో పైటాఫ్తోర ఎండుతెగులు ఆశించుటకు అనుకూలం. తెగులు గమనించినచో, నివారణకు 2 గ్రా. మెటలాక్సిల్ మందును లీటరు నీటికి కలిపి నేల బాగా తడిచేటట్లు మొక్కల మొదళ్ళ చుట్టూ పోయాలి.

**సోయాచిక్కుడు**

- **ప్రస్తుత వాతావరణ పరిస్థితులు పంటలో పొగాకు లద్దె పురుగు ఆశించుటకు అనుకూలం. నివారణకు**
    - **గుడ్లు మరియు పిల్ల పురుగులను జల్లెడఆకులతో సహా సేకరించి నాశనం చేయాలి**
    - **ముందు జాగ్రత్తగా 5శాతం వేపగింజల కషాయాన్ని పిచికారి చేయాలి**
- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు పంటలో వేరుకుళ్ళు తెగులు ఆశించుటకు అనుకూలం. తెగులు గమనించినచచో, నివారణకు 3 గ్రా. కాపర్-ఆక్సి-క్లోరైడ్ మందును లీటరు నీటికి కలిపి నేల బాగా తడిచేటట్లు మొక్కల మొదళ్ళ చుట్టూ పోయాలి.
- ప్రస్తుతం కురుస్తున్న అధిక వర్షాల వలన పంటలో అంతరకృషి చేయడం వీలుకాని చోట 250 మి.లీ. ఇమాజితాపిర్ 10% SL లేదా 40గ్రా. ఇమాజితాపిర్ + ఇమాజమాక్స్ కలుపు మందును 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేసి గడ్డి మరియు వేడల్పాకు కలుపు జాతి మొక్కలను నివారించ వలెను.

**పెసర మరియు మినుములు**

- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు పంటలో తెల్లదోమ ఆశించుటకు అనుకూలం. నివారణకు 1.6 మి.లీ. మోనోక్రోటోఫాస్ లేదా 1.5 గ్రా. ఎసిఫేట్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి లేనియెడల పల్లాకు తెగులు వ్యాప్తి చెందును.

**వేరుశనగ**

- ప్రస్తుతం కురిసిన అధిక వర్షాల వలన వేరుశనగ పంటలో ఇనుప దాతువు లోపం ఆశించుటకు అనుకూలం. నివారణకు పోలంనుండి మురుగు నీటిని తీసివేసి 2-5గ్రా అన్నబేధి తో పాటు 1గ్రా. నిమ్మ ఉప్పు మిశ్రమాన్ని లీటరు నీతికిలో కలిపి 5 రోజుల వ్యవధిలో రెండు సార్లు వర్షం తగ్గిన తరువాత పిచికారి చేయాలి.

**కూరగాయలు**

- అధిక వర్షాల వలన కూరగాయ నారుమడులలో నారుకుళ్ళు తెగులు ఆశించుటకు అనుకూలం. నివారణకు 3గ్రా. కాపర్ ఆక్సి క్లోరైడ్ మందును లీటరు నీటికి కలిపి నేల తడిచేలా మొక్కల మొదళ్ళ చుట్టూ పోయాలి.

**పశుపోషణ**

- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు కోళ్ళలో కొక్కెర తెగులు సోకుటకు అనుకూలం వీటి నివారణకు, టీకాలు వేయించాలి.
  - గొర్రెలలో చిటుకు మరియు PPR
  - ఆవులు మరియు గేదేలలో గొంతువాపు వ్యాధి సోకుటకు అనుకూలం వీటి నివారణకు, టీకాలు వేయించాలి.
  - గొర్రెలలో నట్టల నివారణకు డీవార్మింగ్ చేయవలెను.

ప్రధాన శాస్త్రవేత్త (అగ్రానమి)& అధిపతి